క్లుప్తంగా

చిన్నారులకు భగవద్గీత తరగతులు



భగవద్గీత శ్లోకాలను పారాయణం చేస్తున్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: బలగ హరేరామ మందిరంలో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు భగద్గీత శ్లోక కంఠస్థ తరగతులను ఆదివారం నిర్వహించారు. పరాత్మానంద సరస్వతీ స్వామీజీ చిన్నారులకు భగద్గీతలోని నాలుగో అధ్యాయమైన జ్ఞాన కర్మ, సన్యాసయోగంలోని శ్లోకాలను చిన్నారులచే పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవద్గీత నేర్చుకోవడం ద్వారా మనిషి ఎలా జీవించాలో తెలుస్తుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల విలువల కోసం వివరించారు. కార్యక్రమంలో చిన్మయ మిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ రామారావు

జి.సిగడాం: వినాయక నవరాత్రుల సందర్భంగా ఊరేగింపు సమయంలో కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రామారావు సూచించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిబంధనల మేరకే ఊరేగింపు చేపట్టాలన్నారు. పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆకట్టుకున్న స్వరనీరాజనం



సత్కారాలు చేస్తున్న స్వరనీరాజనం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బాపూజీ కళా మందిర్‌లో బాలు స్వరనీరాజన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా చేయూత స్వచ్ఛంద సంస్థ ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలను అభినందిస్తూ ప్రతినిధులు జమ్ము లక్ష్మి, బెల్లాన కల్యాణ్, బరాటం సంగీత, కొట్ని లింగరాజు, కొండబాబు, పూర్ణలను సత్కరించారు. అనంతరం చక్కనైన బాలు గీతాలను గాయకులు ఆలపించారు. కార్యక్రమంలో మధుకుమార్, సాయిబాబా, క్షేత్రం శర్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



నృత్య ప్రదర్శనలో చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పాండురంగ వీధిలోని రామమందిరంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. అభినయ నృత్యనికేతన్ నీరజ సుబ్రహ్మణ్యం నృత్య దర్శకత్వంలో ప్రదర్శన చక్కగా జరిగింది.

మత్స్యకార కుటుంబానికి పరామర్శ



మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న నాయకులు

గార: ఎస్.మత్స్యలేశం గ్రామానికి చెందిన మైలపల్లి నల్లనాయుడు ఇటీవల మంగళవారు చేపల వేటకు వెళ్లి మృతి చెందారు. దీంతో వారి కుటుంబ సభ్యులను జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు కోనాడ నరసింగరావు, జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు మైలపల్లి పోలీసుల, సొసైటీ అధ్యక్షులు బర్రి రామారావు, సూరాడ కన్నబాబులు ఆదివారం పరామర్శించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన నష్టపరిహారం త్వరగా వచ్చేలా కృషి చేస్తామన్నారు.

వాంబే కాలనీలో ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యుడు

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ అధినాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని వాంబేకాలనీలో బీజేపీ జిల్లా డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు బీపీ, సుగర్ పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు శవ్వాన ఉమామహేశ్వరి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక శోభ



మేధాదక్షిణామూర్తి పూజల్లో చిన్నారులు



మొండేటివీధిలోని లక్ష్మీగణపతికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: వినాయక నవరాత్రులు చివరి దశకు చేరుకుంటున్నాయి. దీంతో బొజ్జగణపయ్యను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఏడో రోజైన ఆదివారం పార్వతీ తనయుడు కొలువైన మండపాలన్నీ భక్తులతో కళకళలాడాయి. వీధులన్నీ ఆధ్యాత్మికశోభను సంతరించుకున్నాయి.

- శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి దేవాలయంలో స్వామివారికి పుష్పయాగం నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్‌కుమార్ శర్మల ఆధ్వర్యంలో గణనాథునికి బంతి, చామంతి, గులాబీ, విరజాజి, సన్నజాజి, కనకాంబరాలు, కలువలు, పారిజాతా పుష్పాలను సమర్పించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.
- మొండేటివీధిలోని లక్ష్మీగణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేత లక్ష్మీగణపతికి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ నిర్వహణ కమిటీ, షిర్డీసాయి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.
- మంగువారితోటలోని సంపత్ వినాయక దేవాలయంలో 200 మంది చిన్నారులచే మేధా దక్షిణా మూర్తి, గణపతి మూలమంత్ర హోమం జరిగింది. పిల్లకు చదువుబాగా రావాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించినట్లు అర్చకులు ఆరవెల్లి మోహనకృష్ణమాచార్యులు, ధర్మకర్త కొండా రాంబాబు తెలిపారు.
- మంగువారితోట హనుమాన్ కూడలి వద్ద జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసన్న ఆంజనేయస్వామి భక్త బృందం ఆధ్వర్యంలో 11 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణ వ్రతాలు అర్చకులు పట్నాల దిలీప్‌శర్మ, రామకృష్ణలు నిర్వహించారు.



హనుమాన్ కూడలి వద్ద సామూహిక సత్యవ్రతాలు

అన్నప్రసాదం వితరణ

శ్రీకాకుళం కల్చరల్: గణపతి విగ్రహాలు పూర్తయిన ప్రాంతాల్లో ఆదివారం అన్నప్రసాద వితరణ జరిగింది. పట్టణంలోని ఎల్‌బీఎస్ కాలనీ వద్దగల పద్మావతినగర్ కాలనీల్లో వినాయక చవితి నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్నప్రసాదం వితరణ చేశారు. అలాగే తోటపాలెం రోడ్డులోని నీలమ్మ కాలనీలో కూడా అన్న ప్రసాద వితరణ జరిగింది. అరసవల్లి కాపువీధిలో సుమారు ఐదు వేల మందికి కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

21 పత్రాలతో పూజలు

గార: సతివాడ సత్యసాయి మందిరంలో జరుగుతున్న గణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం 21 రకాల పత్రాలతో బొజ్జగణపయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపారాధన చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ రామారావు, బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.



పత్రాలతో పూజలు చేస్తున్న దృశ్యం



జి సిగడాం: ఎస్‌పీఆర్‌పురంలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



లావేరు: బెజ్జిపురంలో లక్ష్మీగణపతి హోమం

ఘనంగా గణపతి విగ్రహాల ఊరేగింపు

జి.సిగడాం: మండలం పరిధిలో ఎస్‌పీఆర్‌పురం (ఆర్‌సీహెచ్ అగ్రహారం), నడిమివలస గ్రామాలలో ఆదివారం వినాయక విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. వివిధ రకాలు వేషధారణలతో గ్రామస్తులు ఆకట్టుకున్నారు. కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

కొయ్యాంలో లడ్డూ వేలం

ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో గణపతి నవరాత్రుల వేడుకుల్లో భాగంగా ఆదివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు. రూ.6,100 ధర పలికింది. గణనాథుడిని ఘనంగా ఊరేగించారు.

అన్నసమారాధన

ఎచ్చెర్ల క్యాంపస్: గణపతి నవరాత్రుల్లో భాగంగా కుంచాల కురమయ్యపేటలో ఆదివారం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వినాయకుడ్ని ముద్దాడిన సూర్య కిరణాలు



లక్ష్మీనగర్ వీధిలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరసిద్ధి వినాయక విగ్రహాన్ని సూర్యకిరణాలు ఆదివారం తాకాయి. ఈ దృశ్యాన్ని చూసేందుకు భక్తులు పోటీపడ్డారు.



ఎచ్చెర్ల క్యాంపస్: కొయ్యాంలో నిర్వహించిన లడ్డూ వేలం

లక్ష్మీ గణపతి హోమం

లావేరు: మండలంలోని బెజ్జిపురం గ్రామంలో గల ఉమారామలింగేశ్వర దేవస్థానంలో ఆదివారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా యాగం చేపట్టారు. గ్రామానికి చెందిన భక్తులు హోమంలో పాల్గొన్నారు.



పద్మావతినగర్‌కాలనీలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకురమయ్యపేటలో అన్నసమారాధన



నీలమ్మ కాలనీలో అన్నదానం చేస్తున్న దృశ్యం



కాపువీధిలో అన్నప్రసాద వితరణ

రోటరీ సేవల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం



కార్యక్రమంలో రోటరీక్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: రోటరీ సేవా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని రోటరీ జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావు అన్నారు. రోటరీ క్లబ్ శ్రీకాకుళం ఆధ్వర్యంలో రోటరీ పబ్లిక్ ఇమేజ్ ప్రాంతీయ సదస్సును శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న బృందావనం ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించడం ద్వారా కొత్త సభ్యుల చేరికను పెంచుకోవచ్చుననానరు. ప్రకృతి విపత్తుల సమయంలో క్లబ్ తరఫున విరివిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యఅతిథి, పూర్వ గవర్నర్ సీహెచ్ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. రోటరీ ద్వారా 1995 సంవత్సరం నుంచి ప్రపంచంలో పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంస్థలతో పనిచేసి రూ.17,000 కోట్లు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రోటరీ గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ మల్లా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మహిళా సాధికారత, మహిళ శిశు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. శ్రీకాకుళం క్లబ్ అధ్యక్షురాలు గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలకు కూడా రోటరీ సేవలను విస్తరించామన్నారు. అంబేడ్కర్ యూనివర్సిటీ జర్నలిజం విభాగం ప్రతినిధి డాక్టర్ రెడ్డి తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా రోటరీక్లబ్ చేస్తున్న కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా మరికొంతమంది సేవలు చేరువవుతాయన్నారు. సోషల్ మీడియాలో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సదస్సులో పీడీజీ ఎం.రామారావు, పబ్లిక్ ఇమేజ్ కోఆర్డినేటర్ పి.శివన్నారాయణ, జిల్లా పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ ఎ.వి.రంగారావు, క్లబ్ సెక్రటరీ అన్నెపు అనంతరావు, సెమినార్ చైర్మన్ ఎం.ఆర్.కె.దాస్, ఉపాధ్యక్షులు డాక్టర్ విజయకుమార్, సీవీ రాజులు, డి.శివశంకర్, ఎస్.వసంతరావు, పసగాడ సూర్య, జైశ్రీరామ్, ఐ.వెంకన్నచెట్టి, బరాటం శ్రీనివాస, అభినవ్ పేర్ల, వి.సంతోష్ కుమార్, మంత్రి వెంకటస్వామి, దూసి సంతోష్, ఇచ్ఛాపురం, సోంపేట, విజయనగరం, బొబ్బిలి, సాలూరు, ఆమదాలవలస, రాజాం, శ్రీకాకుళం సెంట్రల్ క్లబ్ నుంచి200 మంది రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గణపతి లడ్డూ వేలం

శ్రీకాకుళం కల్చరల్: వినాయక మండపాల్లో ప్రసాదంగా ఉంచిన లడ్డూలను ఆదివారం వేలం వేశారు. బొందిలీపురంలోని షిర్డీసాయి దర్బార్ వద్ద ఏర్పాటు చేసిన 21 అడుగుల అఖండ గణపతి వద్ద ఏడు కేజీల లడ్డూను వేలం వేయగా బరాటం బైరాగి దంపతులు 7,116 రూపాయలకు దక్కించుకున్నారు. అలాగే జెడ్పీ వెనుక ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలోని వినాయక మండపం వద్ద లడ్డూను వేలం వేయగా ఫిజియోథెరపీ రాజు 12,100 రూపాయలకు సొంతం చేసుకున్నారు. మొండేటివీధిలోని లక్ష్మీగణపతి ఆలయంలోని లడ్డూతోపాటు స్వామివారికి వేసిన పగడాలు, ముత్యాల హారాలను కూడా వేలం వేశారు. వీటిని కోరాడ గోవింద్ మిత్రబృందం 1,62,116 రూపాయలకు దక్కించుకున్నారు.



మొండేటివీధిలో లడ్డూను దక్కించుకున్న గోవింద్ మిత్రులు

రూ.12.38 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులు

- ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ భాగ్యలక్ష్మి



జల్ జీవన్ పనులను పరిశీలిస్తున్న ఏఈఈ భాగ్యలక్ష్మి

జి.సిగడాం: ప్రజలకు తాగునీరు సమస్య పరిష్కారం కోసం జల్ జీవన్ మిషన్ ద్వారా జి.సిగడాం మండలంలోని 36 పనులకు రూ. 12 కోట్ల 38 లక్షల 70 వేలు మంజూరయ్యాయని, ఈ నిధులతో పనులు శరవేగంతో జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని పెంట, పాలఖండ్యాం, మధుపాం గామాల్లో చేపడుతున్న పనులను ఆదివారం పరిశీలించారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఎందువ గ్రామానికి రూ.22 లక్షలు, టిడివలసకు రూ.20 లక్షలు, విజయరాంపురం గ్రామానికి రూ.27.7 లక్షలు, ముక్కుపేటకు రూ.9.6లక్షలు, రొతుపేటకు రూ.25.6లక్షలు, నక్కపేటకు రూ.22.4లక్షలు, మంగమ్మపేటకు రూ.25.6లక్షలు, మధుపాం గ్రామానికి రూ.14లక్షలు, చీడిపేటకు రూ.13లక్షలు, సంతవురిటికి రూ.10లక్షలు, గేదెలపేటకు రూ.24 లక్షలు, పాలఖండ్యానికి రూ.29లక్షలు, ఆనందపురం గ్రామానికి రూ.29లక్షలు, డీఆర్‌వలసకు రూ.27లక్షలు, మానంపేటకు రూ.16లక్షలు, గదబపాలెంకు రూ.23.5లక్షలు, నడిమివలసకు రూ.38లక్షలు, చెట్టుపొదిలాంకు రూ.36.3లక్షలు, జీడిపాలెంకు రూ.23.5లక్షలు, చంద్రయ్యపేటకు రూ.39.5లక్షలు, అబోతులపేటకు రూ.35.2లక్షలు, సేతుభీమవరం గ్రామానికి రూ.35.2లక్షలు, వెలగాడకు రూ.37.3లక్షలు, సీతంపేటకు రూ.32లక్షలు, దవళపేటకు రూ.45.8లక్షలు, వాంద్రంగికి రూ.73.5లక్షలు, కప్పరాం గ్రామానికి రూ.22.4లక్షలు, గొబ్బూరుకు రూ.21.3 లక్షలు, దేవరవలసకు రూ.25.6లక్షలు, పెంట గ్రామానికి రూ.28.8లక్షలు, జగన్నాధవలస 51.2లక్షలు, జగన్నాథపురం గ్రామానికి రూ.41.6లక్షలు, బాతువకు రూ.85.2 లక్షలు, గెడ్డకంచరాం గ్రామానికి రూ.85.2 లక్షలు, జాడకు రూ.57.6లక్షలు, నిద్దాంకు రూ.89.5 లక్షలు మంజూరయ్యాయన్నారు.

సంక్షిప్తంగా..

ఘనంగా దీపారాధన



దీపాలు వెలిగించిన దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని 28వ డివిజన్ పరిధిలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దీపారాధనలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో మండవిల్లి రవి, రమణ, ప్రసాద్, అరుణ పాల్గొన్నారు.

చర్చి పాస్టర్ నియమాకంపై ఘర్షణ

శ్రీకాకుళం క్రైం: నగరంలోని ప్రకాష్‌బాబు ఓల్డ్ బుక్ స్టాల్ సమీపంలో ఉన్న తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ నియామకం విషయమై ఇరువర్గాలు గొడవ పడినట్లు శ్రీకాకుళం రెండో పట్టణ ఎస్సై లక్ష్మణరావు ఆదివిరం తెలిపారు. కొత్త పాస్టర్‌ను ఎన్నుకోవాలంటూ పత్ర సమర్పణకుమారి వర్గం లేవదీయగా.. శాంతిమణిమాల వర్గం దీనికి అభ్యంతరం చెప్పడంతో గొడవకు దారితీసింది. దీంతో ఇటువర్గాల వారు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

పెద్దమందిరంలో సత్యసాయి సంకీర్తన



పెద్దమందిరంలో భజన చేస్తున్న సత్యసాయి సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని పెద్ద మందిరంలో మూడు రోజులుగా జరుగుతున్న వంద గంటల సత్యసాయి నామ సంకీర్తన కార్యక్రమం ఆదివారం కూడా జరిగింది. గార మండలం గోరువానిపేటకు చెందిన సత్యసాయి భజన మండలి సభ్యులు నామ సంకీర్తన చేశారు.

న్యూకాలనీ మందిరంలో

న్యూకాలనీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్తజనుల సేవా కార్యక్రమం ఆదివారం జరిగింది. మతిస్థిమితం లేని ఏడుగురు వృద్ధులకు సేవ చేశారు. క్రాఫ్ కటింగ్ చేసి, స్నానం చేయించి.. కొత్తదుస్తులు వేయించారు. వారికి స్వామి ఫొటో, విభూతి, భోజనం అందచేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జోన్, గార మండలం నుంచి నలుగురు యువకులు సేవల్లో పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ప్రవచనం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో ఉపనిషన్మందిరం, మహతి సంయుక్త నిర్వహణలో జరుగుతున్న సాహిత్య గణపతి ఉత్సవాల్లో బిల్హణీయం అనే అంశంపై ఆదివారం ప్రసంగం జరిగింది. పెద్దిరెడ్డి కృష్ణస్వామి రచించిన ఈ ప్రబంధంలో శృంగార రసం ప్రధానంగా అద్భుతంగా వర్ణించారని వక్త డాక్టర్ బారువ కోమలరావు అన్నారు. ముందుగా వక్తను మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో పతంజలి శాస్త్రి, నరసింహమూర్తి, నారాయణమూర్తి, బాబూరావు, కామేశ్వరరావు, వెంకటరమణ, పి.అప్పలకొండ ఉన్నారు.

చదవటం మాకిష్టం

ఎచ్చెర్ల: ధర్మవరంశాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి ఎం.చంద్రశేఖరరావు ఆదివారం నిర్వహించారు. గొప్పవాళ్ల జీవితచరిత్రలను చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కథలు చెప్పించడంతోపాటు వేమన శతకం, సుమతీశతకం, నీతి కథలు ఇతర కథలు, రామాయణం, భారతం వంటివి చదివించారు. కథలు చెప్పడంలో విజేతలుగా నిలిచినవారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను అందించారు.

ఆర్థికసాయం అందజేత



అఖిలమ్మకు ఆర్థికసాయం అందజేస్తున్న హృదయ ఫౌండేషన్ సభ్యులు

లావేరు: మండలంలోని లావేరు గ్రామానికి చెందిన పేద, ఒంటరి మహిళ డోకి అఖిలమ్మకు హృదయ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రూ.6 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు.

రణస్థలంలో సిరిమానోత్సవ ప్రచార రథం



రణస్థలంలో పోస్టర్లు ప్రదర్శిస్తున్న దృశ్యం

రణస్థలం: విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ సంబరాలు అక్టోబర్ 4వ తేదీ నుంచి నవంబర్ 15వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తామని పైడితల్లి అమ్మవారి దీక్ష పీఠం వ్యవస్థాపకులు ఆర్.సూర్యపాత్రో తెలిపారు. పైడితల్లి సిరిమానోత్సవ ప్రచార రథం ఆదివారం రణస్థలం చేరుకుంది. సిరిమానోత్సవ ప్రచార పోస్టర్లను ప్రదర్శించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వేదమూర్తి ప్రసాద్, రంగారావు పంతులు, భక్తులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com